# పంపుహౌస్‌ను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలి

**అధికారులను ఆదేశించిన మంత్రి జూపల్లి**

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్4:** పాలమూ రురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న వట్టెం రిజర్వాయర్ పంపుహౌస్‌ను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపాల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.నీట మునిగిన పంప్ హౌజ్ ను మంత్రి నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి బుధవారం నాడు పరిశీలించారు. పంపులు నీటమునిగి పోవడానికి గల కారణాలు, వాటి సామర్థ్యం, సర్వీస్, నిర్వహణ తదితర విషయాలపై మంత్రి ఆరాతీశారు. ఆడిట్ టన్నెల్ ద్వారా సొరంగ మార్గంలోకి వస్తున్న వరదకు అడ్డుకట్ట వేశామని అధుకారులు మంత్రికి వివరించారు. ప్రవాహం పూర్తిగా ఆగిన వెంటనే టన్నెళ్ల వద్ద మోటార్లు ఏర్పాటు చేసి సొరంగ మార్గంలో నిలిచిన నీటిని యుద్ధ ప్రాతిపదికన తోడి వేయాలని ఆదేశించారు. నీట మునిగిన పంప్ హౌస్ మోటార్లను పునరుద్ధరణ చేసి యధావిధి స్థితికి తేవాలని దిశానిర్ధేశర చేశారు.




# సాధారణ స్థితికి వరద ప్రభావిత ప్రాంతాలు

**ముమ్మరంగా సహాయక చర్యలకొనసాగింపు**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**



**ఖమ్మం,సెప్టెంబర్4:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్నేరు విలయం నుంచి బాధితులు తేరుకుంటున్నారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రహదారులపై బురదను శుభ్రం చేసే కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. బుధవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇప్పటికే విద్యుత్ పునరుద్దరణ జరిగిందని చెప్పారు. కేవలం మూడు రోజుల్లోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు సాధారణ స్థితికి తీసుకు వచ్చినట్లు ఆయన వివరించారు. వరద బాధితులకు ఆహారం, నిత్యవసర సరుకులను చేతన ఫౌండేషన్‌తోపాటు పలు స్వచ్ఛంద సంస్థలు పంపిణి చేశాయని పేర్కొన్నారు. పొరుగునున్న వరంగల్, నల్గొండ జిల్లాల నుంచి పారిశుద్ధ్య సిబ్బందిని రప్పించామన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా మున్నేరు గండం గడిచిందన్నారు. ఇక గురువారం నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. ద్వారా నష్టం వివరాలను సేకరిస్తామని తెలిపారు. అలాగే వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు. వరద నీటి ముంపు ప్రాంతాల్లో వంట చేసుకునే అవకాశం లేని వారికి టిఫిన్‌తోపాటు భోజనాలు సైతం అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.మరోవైపు అంటు రోగాలు ప్రబలకుండా శానిటేషన్‌తోపాటు హెల్త్ క్యాంపులు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. వరద బాధితులకు రగ్గులు, దుప్పట్లతోపాటు ఆయిల్ ప్యాకెట్లు సైతం పంపిణి చేస్తున్నామన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరదలపై ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# కెసిఆర్ మాదిరిగా ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

**వరదల్లో ప్రజలను ఆదుకునేందుకు వెళ్లాం**

**బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొంగులేటి ఎద్దేవా**

**మృతి చెందిన తండ్రీ కూతుళ్లకు నివాళి..చెక్ అందచేత**

**ఖమ్మం,సెప్టెంబర్4:** కెసిఆర్ మాదిరిగా విదేశీ కుట్ర అంటూ ఫాంహౌస్‌లో కూర్చోలేదని, చినుకు పడిన క్షణం నుంచి ప్రజల్లోనే ఉన్నామని, మా ముందస్తు చర్యల వల్ల వీలైనంత ప్రాణ నష్టం తగ్గించ గలిగామని, గత ప్రభుత్వం పదేళ్లలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజల రక్షణెళి తమకు ముఖ్యమన్నారు. వరదలపై ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి పొంగులేటి తప్పుబట్టారు. దీనికి సంబంధించి మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వర్షాలు, వరదలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారి వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి క్లౌడ్-బరస్ట్, విదేశీ కుట్ర అంటూ మతిలేని ప్రకటనలు చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో ప్రశ్నించారు. విదేశీ కుట్ర అని ఫాంహౌస్ దాటని బిఆర్ఎస్ పార్టీ పెద్దలు ఈరోజు వరదల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆనాడు ప్రకృతిపరంగా కురిసిన వర్షాలను కూడా కుట్రకోణంలో చూసిన ఆ పెద్దమనిషి, ఆయన అల్లుడు హరీష్ రావు కూడా ఇప్పుడు వచ్చిన వర్షాలను కుట్ర కోణంలోనే చూస్తున్నారా అని మంత్రి వ్యాఖ్యానించారు.ఇదిలావుంటే నేలకొండపల్లి ప్రాంతంలో మంత్రి పర్యటించి పునరావాస చర్యలను పరిశీలించారు. అలాగే వరదల్లో కొట్టుకు పోయిన తండ్రీకూతుళ్ల ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి 5 లక్షల చెక్కును అందచేశారు.



# వెలికిచర్ల మద్దిగట్ల శ్రీకృష్ణ జన్మాష్టమి పల్లకి ఊరు ఎరిగింపు కార్యక్రమం

**శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు- త్రైత సిద్ధాంత భగవద్గీత**

**పల్లకిలో శ్రీకృష్ణ పరమాత్మ అందాలు- ఊరు ఎరిగింపులో భక్తుల రద్దీ**





**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలం వెల్కిచర్ల మద్దిగట్ల గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తులతో పల్లకి ఊరు ఎరికింపు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు క్రీస్తుపూర్వము 3228 సం, జూలై నెల 19వ తేదీన బహుళ అష్టమి దినమున వృషభ లగ్నములో పుట్టాడు. ఇప్పటికి 5252 సం?ల పూర్వము శ్రీకృష్ణుడు భూమిమీద పుట్టాడు. అర్థము చేసుకుంటే ఆయన జీవితమే గొప్ప జ్ఞాన సందేశము. దానిప్రకారం శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానము ఇమిడి ఉన్నదని చెప్పవచ్చును. శ్రీకృష్ణుడు ఎదురుకాళ్ళతో పుట్టడమే ఒక విశేషమైతే, ఆయన పుట్టిన అష్టమి దినము కూడా విశేషతను సంపాదించుకొన్నది. అమావాస్య నుండి పౌర్ణమి వరకు 15 రోజులు, అట్లే పౌర్ణమి నుండి అమావాస్య వరకు 15 రోజులుండుట అందరికీ తెలిసిన విషయమే. శ్రీకృష్ణుడు పౌర్ణమి నుండి అమావాస్య వరకు గల 15 దినములందు మధ్యలో గల అష్టమి దినమునందు జన్మించాడు. 15 దినములలో పాడ్యమి నుండి సప్తమి వరకు 7 దినములు, మధ్యలో అష్టమి, తర్వాత నవమి నుండి అమావాస్య వరకు 7 దినములు గలవు. 7o1o7=15 పదిహేనును రెండు సమాన భాగములు చేయవలయునంటే 7 మరియు 7 దినములుగా విభజించగా ఒకటి శేషము మిగులును. ఆ ఒక్క దినము అష్టమిగా గుర్తించి, అష్టమికి ముందు 7. వెనుక 7 దినములు గుర్తించు కోవల యును. శ్రీకృష్ణుడు మధ్య దినమైన అష్టమియందే పుట్టుటకు విశేషమైన అర్థము గలదు. అదేమనగా !భగవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానమునకు, అజ్ఞానమునకు సంధిలా ంటివాడు. అజ్ఞానము నుండి జ్ఞానమునకు, జ్ఞానము నుండి అజ్ఞానమునకు పోవుటకు ఆయన కేంద్రములాంటివాడు. ఎందరో జ్ఞానులు సహితము ఆయన తన జీవితములో నడచుకొన్న పద్ధతులనూ, ఆచరణలనూ చూచి, ఆయన చెప్పిన "గీత" అంతా బాగుగానే ఉంది, కానీ ఆయన ఆచరణ మాకు నచ్చలేదు. ప్రవర్తన ముఖ్యము కదా, లోపల గుణములను బట్టియే కదా, ఎవరైనా ఆచరించేది ఆయన ఎన్ని చెప్పినప్పటికీ శ్రీకృష్ణుడు చేసిన పనులను బట్టి చూస్తే, బోధలు చెప్పినంత గొప్పవాడు కాదని తెలుస్తుందని అంటున్నారు. అటువంటివారు జ్ఞానము నుండి శ్రీకృష్ణుని ద్వారా అజ్ఞానములోనికి పోయినట్లు వారికున్న జ్ఞానము నిష్ప్రయోజనమన్నమాట శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడో వారు అర్థము చేసుకోలేదన్నమాట అట్లే శ్రీకృష్ణుని చూచి ఆయన "చెప్పినది. చేయునది. చేయించునది" అంతా ఒకటేనని తెలిసినవారు జ్ఞానమువైపు సాగిపోగలరు. కావున శ్రీకృష్ణుడు అటు జ్ఞానమునకు, ఇటు అజ్ఞానమునకు మధ్యగలవాడని తెలియునట్లు అష్టమి రోజునే ఎంచుకుని పుట్టాడు. పరమాత్మ జ్ఞానయుతుడై యుండి అజ్ఞానయుతమైన ప్రపంచములోనికి అనగా జ్ఞాన ప్రకాశవంతమైన పరము నుండి అజ్ఞాన అంధకారమైన ప్రపంచములోనికి వచ్చి భగవంతునిగా పుట్టాడు. అని ఎంతో గొప్పగా చెప్పడం జరిగింది భగవద్గీత ఆధారంగానే శ్రీకృష్ణ జన్మాష్టమి చేస్తున్నామని వారు మాట్లాడడం జరిగింది పల్లకి ఊరేగింపు కార్యక్రమానికి కమిట సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నోనిపల్లి బాధితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి





**క్షర విజేత/గట్టు:** జోగులాంబ గద్వాల్ నియోజకవర్గం గట్టు మండలం చిన్నోనిపల్లె గ్రామంలో నిర్వాసితులతో కలిసి ముంపు గ్రామాన్ని సందర్శించిన,జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు చిన్నోనిపల్లి గ్రామంలోకి రిజర్వాయర్ నుండి గ్రామంలోకి వరదనీరు చేరుకుంటుందని భయంతో గ్రామస్థులు బిక్కు బిక్కుమని నివాసాలు ఉంటున్నారు ఆందోళన చెందుతున్న విషయం తెలుసుకొని గ్రామస్థులతో కలిసి గ్రామాన్ని సందర్శించి,వీధి వీధి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు దీంతో గ్రామస్థులు తమ సమస్యలను చెప్పారు అనంతరం రిజర్వాయర్ ద్వారా మునిగిన పంట పొలాలను పరిశీలించి,రైతులతో మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ తరుపున నుండి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారుఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు షిఫ్టింగ్ కు మూడు నెలలు సమయం ఇవ్వాలని వారు కోరారు.నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గతంలో 18 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్లాట్లు ఇవ్వలేదని,ఇప్పుడు అలాంటి వారిని గుర్తించి నివాస గృహాల నిర్మాణం కోసం ప్లాట్లు మంజూరు చేయాలని వారు కోరారు చిన్నోనిపల్లి గ్రామస్థులు పై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చేపట్టకుండా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రతి ఒకరికి అందేలా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.చిన్నోనిపల్లి గ్రామస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అంతక ముందు పంచాయతీ సెక్రటరీ రవీంద్ర గౌడ్ తో మాట్లాడి,మునిగిన పంట పొలాలకు నష్టపరిహారం పై వివరాలు సేకరించి జిల్లా అధికారులకు,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుక పోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నూర్ పాషా,రాజు నాయుడు,తిమ్మప్ప గౌడ్,రాయపురం వీరేష్, కర్రెప్ప,బాసు బొజ్జయ్య నాయుడు, రామచంద్రగౌడ్, నరసింహులుగౌడ్, నల్లారెడ్డి,రాజు, మద్దిలేటి,శాంతప్ప,లోకేష్ రాజు ,జగదీష్, మరియు చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరదలు ఆగలే ప్రయాణం సాగలే



**అక్షర విజేత ఎర్రుపాలెం:** వర్షుడు కరుణించినట్లే కరుణించి తన ప్రతాపని మళ్లీ విజృంభిస్తున్నట్లు వాతావన పరిస్థితిని బట్టి తెలుస్తుంది. నిన్న రాత్రి కురిసిన వర్షానికి ఎర్రుపాలెం మండలం పెద్ద గోపవరం, జమలాపురం వెళ్లే ఆర్చి వద్దగల అలుగు వాగు బుధవారం ప్రమాద్‌కరంగా రోడ్డుపై పారటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. అనుకోని వాగు వరద ఉధృతిని చూసి ప్రయాణికులు జంకుతున్నారు. వరద అధికమవడంతో ముందు జాగ్రత్త చర్యలుగా వాగుకు ఇరువైపులా ట్రాక్టర్ల అడ్డంపెట్టి వాహనదారులను, ప్రజలను స్థానిక అధికారులు అప్రమత్తం చేశారు. ప్రజలు భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసర సమయంలోనే బయటికి రావాలని లేనియెడల వచ్చి మార్గమధ్యలో వాగులు, వంకలు,వరదల్లో చిక్కుకొని ప్రమాదాల బారిన పడవద్దని, మొండితనంతో ప్రయాణం కొనసాగించాలని సాహసాలు చేసి తొందరపాటు నిర్ణయాలతొ తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని అధికారులు వాహనదారులను కోరుతున్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎక్కడెక్కడ వరదలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి వాటికి తగిన పరిష్కారాలను,ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం

# వరదబాధితజర్నలిస్టుకుటుంబాలకు చేయూత

**- నిత్యవసర వరద బాధిత జర్నలిస్టు కుటుంబాలకు చేయూత**

**- నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టీయూడబ్ల్యూజే కమిటీ**

**- నిరాశ్రయ జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం**

**- జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

అక్షర విజేత ఖమ్మం :- మున్నేరు వరద భీభత్సవానికి ఖమ్మం



నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై ప్రజలు తీవ్ర నష్టానికి గురయ్యారని, అందులో పలువురు జర్నలిస్టు కుటుంబాలు కూడా సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని అటువంటి జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో నిరాశ్రయులైన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉండి ఆదుకోవాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆదేశానుసారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. మున్నేరు ఉధృతకి నిరాశ్రయులైన జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్యపడుద్దని అభయమిచ్చారు. గతంలో అనేక ఘటనలు జరిగినప్పుడు జర్నలిస్టుల కుటుంబాలకు తమ యూనియన్ అండగా నిలిచిందని తెలిపారు. ఆపద సమయంలో ఆదుకోవడమే టీజేఎఫ్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, మోహన్, జీవన్ రెడ్డి, కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు , పెంటివెంకటేశ్వర్లు, సాయి, రవీందర్, బాబు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం

- ఎవరూ అధైర్య పడొద్దు- అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం రూరల్, నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం రూరల్ / నేలకొండపల్లి :** ముంపు బాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, రామన్నపేట దానవాయిగూడెం గ్రామాల్లో, నేలకొండపల్లి మండలంలోని చెరువుమదారం, కట్టుకాచారం రామచంద్రాపురం, సుర్దేపల్లి గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. రహదారుల మరమ్మత్తులు, తక్షణ సహాయం, బాధితుల వివరాల సేకరణ పై అధికారులకు తగు సూచనలు చేశారు. అధికారులు సర్వే ప్రక్రియ వెంటనే చేపట్టి, పూర్తి చేయాలన్నారు. సర్టిఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామన్నారు. తడిసిన బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తామన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మునిసిపల్ డిఇ ధరణి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు వరదల్లో సర్టిఫికెట్లు

**కోల్పోయిన వారికి ప్రత్యేక శిబిరం-**

**-జిల్లా పౌర సంబంధాల అధికారి ఖమ్మం.**

**అక్షర విజేత ఖమ్మం** :-సర్టిఫికెట్ల జారీకి ఈ నెల 11న



(బుధవారం) ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు పోగొట్టుకున్న వారికి ఇట్టి శిబిరాన్ని ఏర్పాటుచేసి సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. విదేశాల్లో అడ్మిషన్లు తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తే, వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్లు అందజేయబడునని ఆయన అన్నారు. మిగతా వారు తమ సరిఫికెట్లకు ఈనెల 11న చేపట్టే ప్రత్యేక శిబిరానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పాస్ పోర్ట్, విద్యార్హతలు తదితర సర్టిఫికెట్లు పోగొట్టుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల చొప్పున చెక్కుల పంపిణీ

**- అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**అక్షర విజేత నేలకొండపల్లి :** కూసుమంచి : భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతిచెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుమారులు ఎస్. కె. యూసుబ్, ఎస్. కె. షరీఫ్ లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొసలి కన్నీళ్లు కార్చింది

**-టీ మీడియా మురళీకృష్ణ**







**అక్షర విజేత ఖమ్మం :**అవును మొసలి కన్నీరుకార్చింది.కారుస్తుంది ఇంకా..బాధతో కాదు చూసే వారి నుండి సానుభూతికోసం. .ఏంటి ఆ కథ అంటారాచూడండి. ఖమ్మం నగరం లొ మున్నేరు ముంపు కు గురి అయిన వారికి కొంతమంది సాయం,సహాయం చేసారు. వారి లొ కొందరు మానవత్వం చేస్తే.. మరికొందరు నేను మంచివాడిని.గొప్ప వాడిని అని చెప్పు కోవడానికి చేసిన సాయం..వేల కోట్లు జనాన్నినీట ముంచిసంపాదించి. .ఇక్కడ కు వచ్చి ఫోజు ఇస్తే నాలాంటోళ్లు నమ్మరు..వివరాల్లో కి వెళదాం.ఖమ్మం నగరం లొ పార్సి వారి భూములు ప్రాంతం..నేటి పార్సి బంధం (అంబే పికచ్చార్ ప్యాలెస్ )..లొ లాకారం చెరువు కు లింక్ చెస్తూ మూడు జాల కాలువలు...సంబాని నగర్ మీదుగా.దంసు లాపురం చెరువు లోకి కలిసె విధం గ ఉండేది.. పార్సి వారి పొలాలు నివాస ప్రాంతంగ మారాయి.ఆ కాలువ లు పై కన్నేసిన కుటుంబం అయిదు దశాబ్దలు నాడే కబ్జా చేసింది..ఆ నాడే కాలువఆరంభం లొ పూడ్చి ప్రభుత్వ పాఠశాల చిన్న భవనం నిర్మాణం చేయించారు..నాటి నేటి వరకు వరకు ఆ కబ్జా స్థలం పేద మధ్యతరగ తి టార్గెట్ గ విక్రయాలు చేస్తునే ఉన్నారు.కొన్ని తప్పుడు సర్వే నెంబర్ వివరాలు తో,మరికొన్ని 5-5-25/1(5-5-25 నా ఇల్లు )నుండి మొదలు పెట్టి వేసి రిజిస్టర్ చేశారు.(నా ఇంటి కి పార్సి బంధం కు కిలోమీటరు దూరం ఉంది.)సంబాని నగర్ పార్క్,షోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ స్థలాలు చివరి కి ఎంప్లాయిస్ సొసైటీ స్థలం కూడా కొట్టే సిన చరిత్ర ఉంది..ఇంకో మాజీ ప్రజాప్రతినిది ఏకంగా 3 వేల మంది పేదల ను తరి మేసి..కాలువ కబ్జా ఆపై రెగ్యులర్ చేయించు కొని అంద మైన భవనాలు కట్టారు..ఇట్లా మరికొంత మంది చేసిన కబ్జా లు ఈ నాడు మమత ఏరియా, తుమ్మల గడ్డ,దంసల పురం ప్రాంత వాసులుఈ రోజు వరకు నీటి లొ ఉన్నారు..వేల కోట్లు కబ్జా సొమ్ము తో లగ్జరి జీవితం అనుభ విస్తున్నారు..అటువంటి వారు..మునిగిన ఒకటవ టౌన్ ప్రాంత ము వైపు కన్నెత్తి చూడటం లేదు. చూడరు.అక్కడి బాధితులు కు పరామర్శ లేదు..లోకం కోడి అయ్యి కూస్తున్న...వరద కు మూలం గురించి మాట్లాడరు..ఫ్లక్సీ లు పెట్టు కొని, బిస్కెట్ లు,వాటర్ బాటిళ్లు ఇచ్చి ఫోటో లకు ఫోజు ఇవ్వడము బాధా కరం..వరద వచ్చిన ప్పుడు మాత్రమే ఇక్కడి వారికీ బాధ కబ్జాస్థలం అని తెలియక కొన్న పేద,మధ్యతరగతి వారు నిత్యం అబద్ర తో జీవిస్తున్న రు..నా ఇంటి కి లేని బై నంబర్ చూసి నేను భయం తో ఉన్న.. కబ్జా గార్ల కుటుంబం కు నావినతి..చేత నైతే మీ పేరున ఉన్న కబ్జ ఆస్తులు వరకు అయినా ప్రభుత్వం కు సరేండర్ చేసి..ఆ ఆస్తులు లు అమ్మి వరద భాదితులుకుఇ వ్వమనండి. లేదా.మీరే అమ్మి ఆ సొమ్ము ఆ డబ్బులు వరద బాధితుల కు సహాయం చేయండి.వరద ఇక రాకుండ నిర్మాణం లు చేయించండి.మొసలి కన్నీరు కారిస్తే. నాలాంటి నోరు,దమ్ము,దైర్యం, తెగింపు ఉన్న జర్నలిస్ట్ లు ఆగరు.

## విద్యలో ఆసియా ఖండంలోనే వెనక బడిన గట్టు మండలం దళిత విద్యార్థుల పట్ల వివక్షత

**అక్షర విజేత/గట్టు:** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం గట్టు మండలం బోయలగూడెం లో విద్యార్థినులుబోయలగూడెం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దళిత విద్యార్థులను పాఠశాలకు రానివ్వకుండా ఇంటికి పంపిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు. దీనికి మద్దతుగా గట్టు ఎం ఈ ఓ కూడా అవహేళన చేస్తూ మాట్లాడుతున్నాడు. 9వ తరగతి అమ్మాయి అనారోగ్యం కారణంగా పాఠశాలకు కొన్ని రోజుల పాటు పాఠశాలకు వెళ్ళలేదు. ఆ కారణం మీ మాదిగ జాతికి చదువు అంటదు అని అవహేళన చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు. డీ ఈ ఓ కి చెప్పిన ఫలితం లేకపోవడంతో విద్యార్థులు సీడ్ పత్తి కి వెళు _న్నారు. చదువుకుంటామని ముందుకు వస్తే తిరిగి పంపిస్తున్నారు. కాబట్టి ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు మాకు న్యాయం చేయాలి అని వేడుకుంటున్నారు ప్రధానోపాధ్యాయుడిని ఎం ఈ ఓ ని సస్పెండ్ చేయాలని విద్యార్థులు వాళ్ళ తల్లీ తండ్రులు డిమాండ్ చేశారు. చదువుకోసం ఎదురుచూస్తున్న దళిత విద్యార్థినీలు.

# ఎవరిదీ పాపం ఎవరికి శాపం

## మేడికొండ రహదారి నిర్మాణంలో ఎందుకీ నిర్లక్ష్యం

**అక్షర విజేత అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం తెలంగాణ,కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే రహదారి అయినా చిన్న చూపుకు కారకులేవరు ఈ వర్షానికే రెండుసార్లు పోలోని వాగు తెగి పది రోజులు ప్రయాణాలు బంద్ అయినా తుతూ మంత్రపు చర్యలకు బాధ్యులేవరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనమో అర్థం కాని అయోమయంలో ప్రజలు ఓట్లేసిన పాపానికి రోడ్డు సౌకర్యం లేక ఆరేళ్లు నరకం అనుభవించిన తుపత్రాల్ల, మేడికొండ,కిసాన్ నగర్,పులికల్, రాజాపురం,బైనపల్లి గ్రామాల ప్రజలకు నెలరోజులుగా రోడ్డు తెగటంతో పడుతున్న ఇబ్బందులు దేనికి సంకేతమో ఆ దేవుడికే ఎరుక గర్భిణీలు, బాలింతలకు,వృద్ధులకు అనుకోని ఆరోగ్య సమస్యలు వస్తే దిక్కెవరో ఒక్కసారి ఆలోచించండి మహాప్రభో అంతరాష్ట్ర రహదారి మార్గం ఘగమమైందని సంతోషించాలా వారాలకు వారాలు ప్రయాణాలకు బ్రేకులు పడుతున్నందుకు బాధపడాలో అర్థం కాక లోలోన మదన పడుతున్న ప్రయాణికులెందరో దైవ దర్శనం కోసం మంత్రాలయానికి వ్యాపారం కోసం ఎమ్మిగనూరు కు ఆదోని కు ఉన్నతవిద్య కోసం బెంగుళూరు లాంటి ప్రాంతాలకు ఈ మార్గంలో వెళ్లాలని వందల కిలోమీటర్లు దూరం ప్రయాణం చేసి వచ్చిన ప్రయాణికుల బాధలు పోలోని వాగువద్ద చుస్తే వర్ణనాతీతం బస్సులు లేక,ఇతర వాహనాలు రాక రోజుల తరబడి పల్లెల పిల్లలు పట్టణ విద్యకు దూరమైతే మూల్యం చెల్లించుకోవాల్సింది ఎవరో ఆలోచించండి వాగుపై స్లాబ్ వేసేందుకు వేసవి కాలమే పిల్లర్లు సిద్దమైనా స్లాబ్ వేయకపోవటంలో నిర్లక్ష్యమేవరిదో ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పోలోని వాగు బ్రిడ్జి పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రయాణికుల అసౌకర్యాన్ని తీరుస్తారని ఆశిస్తూన్నారు...

# నెంబర్ ప్లేట్‌లేని వాహనాలపై కేసులు

## ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



**అక్షర విజేత గద్వాల్ టౌన్:**గద్వాల్ పట్టణం వాహనాల నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనదారులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గద్వాల్ సీఐ కార్యాలయ పరిధిలో వాహనాల తనిఖీ చేపట్టారు.సరైన పత్రా లు లేని,డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు.మైనర్లు వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానాలతో పాటు సరైన నంబర్ ప్లేట్లు, పత్రాలు లేని పలు ద్విచక్రవాహనాలకు జరిమానాతో పాటు సిజ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ...కొందరు వాహనదారులు వాహనాల నెంబ ర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.నెంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూచుకోవాల్సిన బాధ్యత వాహనదారులపైన ఉందన్నారు. తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడంలాంటి వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. వర్షాకాలం కాబట్టి వాహన దారులు హెలిమెంట్ ధరించి,అప్రమత్తంగా నడపాలని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహనదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్,సుధాకర్, విష్ణు,తిమ్మప్ప, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నుండి  అప్రమత్తంగా ఉండండి

## కృష్ణ ఎస్సై SM నవీద్



**అక్షర విజేత కృష్ణ:** కృష్ణ మండలంలోని హిందూ పూర్ గ్రామంలో కేజీబీవీ స్కూల్ లో ఈరోజు  ఎస్సై ఎస్ఎం నవీద్ విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఏపీకె ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. మీ కుమారుడు /కూతురు అరెస్టై మా కస్టడీలో ఉన్నారని, కేసు లేకుండా వదిలెయ్యాలంటే డబ్బు పంపండి అని సిబిఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, %జుణ% అధికారులమంటూ వచ్చే కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ పోలీస్ కానీ, మరే ఇతర దర్యాప్తు సంస్థలు గాని డబ్బు అడగవని అన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి గాని లేదా www.cybercrime.gov.in లో సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో  చంద్ర శేఖర్, వెంకట్ రామి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద బాధితుల కోసం 10 లక్షల రూపాయల చెక్కును విరాళంగా అందజేసిన ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్



**అక్షర విజేత ముదిగొండ** :-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు  సమక్షంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి మున్నేరు వరద బాదితుల సహాయక చర్యల కోసం ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ వారు 10లక్షల చెక్కును విరాళంగా అందజేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,సాధు రమేష్ రెడ్డి,గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులుఉప్పల వెంకటరమణ,నల్ల శ్రీనివాస్ రెడ్డి,దొడ్డ రాకేష్,ఆకుల నాగేశ్వరరావు రియాజ్,వాసు లల్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..

## 88 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి పేదలకు రూ.23 లక్షల లబ్ధి



**అక్షర విజేత ఖమ్మం:-** ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం బుధవారం పంపిణీ చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 88 మందికి రూ.23లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సదర్భంగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ జాప్యం లేకుండా.. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం ఎమ్మెల్యే మట్టా



**అక్షర విజేత /సత్తుపల్లి -** సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అన్ని విధాలా అండగా ఉంటామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ఇళ్లలోకి వరద రావడంతో వసతి కోల్పోయి పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న పలు కుటుంబాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ తో కలిసి ఎమ్మెల్యే నిత్యావసర సరుకులు బుధవారం పంపిణి చేశారు. వేంసూరు మండలంలోని కందుకూరు రైతు వేదిక, వేంసూరు ఎస్సీ బాలుర వసతి గృహ%శీ%లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో నివాసం ఉంటున్న సుమారు 100 కుటుంబాలకు బియ్యం, పప్పు, కూరగాయలు, పలు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో  సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్  దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసీ చైర్మన్  భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీతారాం నాయక్ మృతి పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





**అక్షర విజేత / కొల్లాపూర్ :** కొల్లాపూర్ మండలం సున్నపుతాండ కు చెందిన గిరిజన బిఆర్ఎస్ నాయకుడు నిన్న సాయంత్రం పొలం దగ్గర విద్యుత్తు ప్రమాదం లో మరణించారు విషయం తెలిసి నేడు వారి స్వగృహం సున్నపుతాండ లో వారి పార్థివ దేహానికి పూలమాల తో నివాళులార్పించారు సీతారాం నాయక్ లాంటి మంచి మనిషి ఎలాంటి కల్మషం లేని వక్తి మన మధ్య లేకపోవడం చాలా భాద గా ఉందని ఎప్పుడు ప్రజా సేవ కోసం గ్రామ ప్రజల మేలు కోసం పాటుపడే వారు అని అనునిత్యం గిరిజన సోదరుల అభ్యున్నతి కోసం ఆరాటపడే వారు వారు మరణించడం భాధాకరంఅని అన్నారు అనంతరం సీతారాం నాయక్ అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబ సభులకు ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు , నాయకులు ,గ్రామ ప్రజలు , తదుతరులు ఉన్నారు

## మా సేవలను గుర్తించి ఉద్యోగాలు కొనసాగించండి

**- గురుకుల అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)**

**- గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి కి వినతి**

**- 10 సంవత్సరాలుగా సెలవులు లేకుండా తక్కువ వేతనంతో ఎక్కువ పనిచేస్తున్నాము**



**అక్షర విజేత ఖమ్మం :-** గత 10 సంవత్సరాలుగా అన్ని అర్హతలు ఉండి ఎటువంటి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ చేసుకోవడానికి అవకాశం లేకుండా, తక్కువ వేతనానికి సెలవులు లేకుండా ఎక్కువ సమయం కేటాయించి, కరోనా లాంటి భయంకర సమయంలో కూడా గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేశామని మా సేవలను గుర్తించి అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)గా మా ఉద్యోగాలు కొనసాగించాలని గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి ని కలసి బుధవారం అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) వినతిపత్రం అందజేశారు. అందుకు జెడ్సీవో స్వరూపరాణి సానుకూలంగా స్పందించి గురుకుల సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి తన వంతుగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) మాట్లాడుతూ. గురుకుల విద్యాసంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించాలని గురుకుల కార్యదర్శి ఒక్కరోజులో తీసుకున్న నిర్ణయం అయోమయానికి గురిచేసిందని, ఎటువంటి లోపాలు లేకుండా తక్కువ వేతనానికి గురుకులాల్లో పనిచేస్తున్నామని, సమాచారం ఇవ్వకుండా ఒక్కరోజులో అన్యాయంగా మమ్ములను తొలగించి మా కుటుంబాలను రోడ్డును పడేయడం న్యాయం కాదన్నారు. తక్షణమే మమ్ములను ఉద్యోగాల్లోకి తీసుకొని మాకు న్యాయం చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అందరిని క్రోడీకరించి, పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగాలు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దార మమత, సుజాత, లత, కొరకొప్పుల సునీత, వీర నాగమణి, సుశీల, దుర్గ, సరస్వతి, శిరీష, మందుల రమాదేవి, అనిపాల్గొన్నారు.

# కేసీఆర్ తెలంగాణను డల్లాస్ చేస్తానని చెప్పి కల్లాస్ చేశారు

**-ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ ప్రభుత్వం - పుర చైర్మన్ పుట్టపాకల మహేష్, సమన్వయ కర్త సతీష్**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రజలను టిఆర్ఎస్ నాయకులు పరామర్శించకుండా కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తూ రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదని పుర చైర్మన్ పుట్టపాకల మహేష్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ అన్నారు. వనపర్తి పట్టణంలోని నందిహిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పుర చైర్మన్ పుట్టపాకల మహేష్, సమన్వయకర్త సతీష్ ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మంగళవారం మాజీ మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు చూస్తుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో అకాల భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లా అన్ని నియోజ కవర్గాలలో ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు ఎవరికీ ఏ హాని జరగకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సమాచారం తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. కానీ మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన బట్ట కాల్చి మీదేసినట్టు మాట్లాడుతున్నారనీ ఎమ్మెల్యే మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో అకాల వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయిన వారికి మనోధైర్యం ఇస్తూ లోతట్టు ప్రాంతంలో ఉన్న వారిని ఎప్పటికప్పుడు అధికారులను వెంబడి పెట్టుకుని నియోజకవర్గంలో చెరువులు, గుంటలు ఎక్కడ ఏ ప్రమాదం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు తక్షణ సహాయక చర్యలు చేస్తూ పర్యటిస్తున్నామని తెలిపారు. భారీ వర్షాలకు వరద బాధితులను టిఆర్ఎస్ నాయకులు పరామర్శించకుండా కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం జిల్లాలో ఒక యువ శాస్త్రవేత్త ఓ సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా రోడ్డు మార్గంలో వర్షంలో చిక్కుకుపోయి పైనుంచి చెరువులు అకస్మాత్తుగా తెగడంతో ఆమె కొట్టుకపోయిందని భాదకరమైన సంఘటన వరద బాధితులకు సానుభూతి సహాయ చర్యలు చేయకుండ దీన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడటం వారి నీచ బుద్ధి ప్రజలు గమనించాలన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు. మాజీ మంత్రికి అధికారం పోయిన తర్వాత ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదనీ మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఏనాడైనా వరద బాధితులను పరామర్శించాడా పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏనాడైనా వరద ప్రమాద బాధితులను పరామర్శించారా ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నీతి సూత్రాలు చెబుతున్నారనీ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉందనీ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజల దగ్గరికి వెళ్లి ఆ సమస్యను పరిష్కరిస్తున్నామనీ ఖమ్మంలో యువ శాస్త్రవేత్తను కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి లపై ఇంకొకసారి తప్పుడు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని తస్మాత్ జాగ్రత్త అని మాజీ మంత్రిని హెచ్చరించారు. గత ప్రభుత్వం తెలంగాణను డల్లాస్ చేస్తామని చెప్పి తెలంగాణను కల్లాస్ చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ జంపన్న వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి రాజసింహారెడ్డి సింగోటం నాయుడు ఆయుబ్ ఖాన్ రాములు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో మరణించిన మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**డీకే మాదిగ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు**



**అక్షర విజేత / కొల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో మరణించిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ మాట్లాడుతూ వర్షాలతో పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు 30000 రూపాయలు తక్షణ సహాయం అందించాలని,డీకే మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో లేనప్పుడు గత ప్రభుత్వంలో డిమాండ్ చేసినట్లు అకాల వర్షాలతో మరణించిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి అని ఏ రకంగా చెప్పాడో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా కచ్చితంగా మరణించిన కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అని అదే రకంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మరణించిన కుటుంబానికి 5 లక్షల రూపాయలు, ఎకరాకు 10000 ఇస్తానని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పినట్టు ఎకరాకు 30000 రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే కేవలం రోడ్ షోకు వచ్చినట్లు వచ్చి వెళుతున్నారే తప్ప కనీసం వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చడం లేదని డీకే మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేము ఉన్నామంటూ భరోసా ఇవ్వడం కాదు ఆ భరోసాను రైతుల పట్ల ఖచ్చితంగా చూపించి వాళ్లకు తక్షణ సాయం కచ్చితంగా అందించాలని . రైతు భరోసా కింద రైతులకు ఎలాగో న్యాయం చేయలేకపోయారు. కాబట్టి అకాల వర్షాలతో మరణించిన వాళ్ళ కుటుంబానికి మరియు పంట నష్టపరిహారం ఇవ్వాలని రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు

# జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

**రక్తహీనత, స్యాం మ్యామ్ పిల్లల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు పోషణ మాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లాలో ఆరోగ్యవంతులైన యువతను తయారు చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 30 వ వరకు జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం ఐ.డి.ఒ.సి సమావేశ మంది రంలో స్త్రీ శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మాసంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా రోజున ఎనీమియా, ఆరోగ్య సమస్యలు ఉన్న తల్లి - పిల్లలను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్ళి ఆరోగ్య సమస్యలు ఏమైన ఉన్నాయా అనేది పరీక్షలు చేయించాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్న 765 మంది శ్యామ్,మ్యామ్ పిల్లలను సాధారణ స్థితికి తీసుకువచ్చి ఆరోగ్య వంతులను చేసేందుకు అంగన్వాడీ కార్యకర్తలు, సుపర్వైజర్లు, సి.డి.పి.ఒలు కృషి చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, మెప్మా సంఘాలతో కలిసి పౌష్టికాహారం గురించి మహిళలకు, పిల్లలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జాతీయ పోషణ మాసం పోస్టర్ ను ఆవిష్కరించారు. దేశంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు తనవంతు కృషి చేస్తానని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, వైద్య అధికారులు, జిల్లా అధికారులు, సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం కాంగ్రెస్ ప్రభుత్వం

**సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కుల ద్వారా కుటుంబాలకు భరోసా**

**సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్**

**హుజూరాబాద్ టౌన్,సెప్టెంబర్4** :హుజురాబాద్ నియోజక వర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరు ఆపదలో ఉన్న, ఎలాంటి కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటానని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నదని, హుజు రాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉందని, ఎవరు ఆధైర్యపడవల్సిన అవసరం లేదని బుధవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యం చెందినవారికి వారి కుటుంబాలకుభరోసాగా సిఎం,ఆర్,ఎఫ్ చెక్కులు అందజేసిన సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన నిరుపేదలందరికి సహాయం అందుతుందన్నారు. ప్రజల కోసం,



రాష్ట్ర ప్రభుత్వం ఇంక కొని సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని ప్రజలు గమనిస్తున్నారని వోడితల ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పొంగిపోర్లుతున్న వాగులను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**పెగడపెల్లి సెప్టెంబర్ 4:** పెగడపెల్లి మండలంలోని లింగపూర్ చెరువును శాలపెల్లి అడుపపల్లి రంగదాముని పల్లె మధ్య గల వాగును బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి పరిశీలించారు. ఈ సంధర్భంగా అధికారులకు తగు సూచనలు చేసి ముందస్తుగా తీసుకుంటున్న చర్యలపైన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా అడ్లూరి మాట్లాడుతూ..గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెగడపెల్లి మండల లింగాపూర్ గ్రామంలోని చెరువు నిండడంతో అట్టి చెరువును పరిశీలించరు శాలపెల్లి నుండి అడపపెల్లి,రంగధాముని పల్లె గ్రామాల చుట్టూ కూడా వరద వచ్చి గ్రామాలు దిగ్బంధం కావడం జరిగిందని,అట్టి గ్రామాలకు రాకపోకలు కూడా నిలిచిపోగా ,దాని పైన కూడా అధికారులతో మాట్లాడి గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించరు సి.ఆర్.ఆర్ గ్రాంట్ నుండి ఐదు కోట్ల రూపాయలతో ఇట్టి గ్రామాలకు సంబంధించి బ్రిడ్జి నిర్మాణానికి నివేదికలను కూడా పంపించరు , తూములకు కూడా మరమ్మతులు పూర్తి చేస్తామని,మద్దులపల్లి గ్రామానికి చెందిన బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా త్వరిత గతిన పూర్తి చేస్తామని,మండలానికి సంబంధించి రోడ్లు కూడా వరదల వల్ల కొంత దెబ్బతినడం జరిగిందని వాటికి కూడా తాత్కలికంగా మరమత్తులు చేయాలని అధికారులను ఆదేశించరు ,భగవంతుని దయ వల్ల ఎక్కడ ఎటువంటి ప్రాణనష్టం ఆస్థి నష్టం జరగలేదని, ఈ మండలానికి సంబంధించి చెరువులు రోడ్లు,హై లెవెల్ బ్రిడ్జ గురించి కలెక్టర్ కి నివేదిక అందిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి వీఆర్వో శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బరుగుల శ్రీనివాస్నాయకులు తౌటు గంగాధర్ ముదిగంటి పవన్ రెడ్డి సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లాపర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పెట్టీ పూజించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. బుధవారం కాలుష్య నియంత్రణ మండలి సహాయ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా. విద్యులత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద గణపతి విగ్రహాలు నిమజ్జనం చేశాక నీటిలో త్వరగా కరగకపోవడమే కాకుండా నీటి కాలుష్యాన్ని చేస్తుందన్నారు. ఇది పర్యావరణానికి హాని కలిగిస్తుందని అందువల్ల మట్టి గణపతి విగ్రహాలను పెట్టడం సమాజ హితం అవుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో మట్టి గణపతి విగ్రహాలు పెట్టీ పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు.ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా వనపర్తి జిల్లాలో 8 అంగుళాల వినాయక మట్టి విగ్రహాలు ఉచితంగా పంచనున్నట్లు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా. విద్యులత తెలిపారు.

# వదల కు వర్షాలకు నష్టపోయిన రైతులకు లక్ష రూపాయలు సహాయం అందించాలి

**ఇండ్లు పడిపోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**

**తాసిల్దార్‌కి వినతి ఎస్ రాజు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని పదుల సంఖ్యలో ఇండ్లు కూలిపోయాయని వందల సంఖ్యలో ఇండ్లు దెబ్బతిన్నాయని క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పంట నష్టపోయిన రైతులకు లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఇండ్లు పడిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటివరకు ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించలేదని ఇప్పటికైనా ప్రతి గ్రామంలో ప్రభుత్వ అధికారులు పర్యటించి వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను అంచనా వేయాలని ఆత్మకూరు తాసిల్దార్ రాజు కి సిపిఎం పార్టీ మండల కమిటీ తరఫున మెమొరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయుడు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు